శుభమస్తు.

శ్రీలలితా పరమేశ్వరీ కరుణాసంప్రాప్త
కవిత్వవైభవుండును, కామభట్లవంశ
సంభవుండును, కాశ్యపసగోత్రుండును,
జానకీరామార్య తనూభవుండును
విద్వత్కవివిధేయుండునునగు
వేంకటరామ నామధేయ కవివర్యునిచే
రచియింపంబడిన

శ్రీపార్ధివలింగశతకము

శ్రీకవిరాయని శివరామశాస్త్రిగారిచే
పరిశీలింపంబడి
శ్రీమండపాక విశ్వనాధశాస్త్రిగారి
సహాయమ్మువలన
విశాఖపట్టణంబున
శ్రీశారదాముకుట ముద్రాక్షరశాలలో
శ్రీవెంపరాల జగన్నాధ శాస్త్రిగారివలన
పరిష్కరింపంబడి
ముద్రింపంబడినది.

Printer, A. Venkatareddi. 20-12-01

లకు। భావజదర్పభంగ పా॥ ౭॥ నీవలె భూతదయా
సద్భావముగల దైవమెవరు భర్గా నీవే। నీవిషపానమె
సాక్ష్యము। భావజదర్పభంగ పా॥ ౮॥ ఏవేదంబుల
సారము। నీవే దైవంబటంచు నిఖిలాగమముల్। వేవేవిధ
ములబల్కెడి। భావజదర్పభంగ పా॥ ౯॥ కరుణా
రసవరుణాలయ। శరణాగతవరద భక్తజనరక్షణ నీచ
రణాంబుజములె నమ్మితి। పరిపాలించు కృపాపాంగ పా॥
ధీరులు వేదాంతార్థవి।దాహులు సనకాదియోగిజలజాత్రు
లు ని। న్గౌరిభజియించువారల। పాతదయా వృషతురంగ
పా॥ ౧౦॥ అద్రితనయా మనోహర। విద్రావిత పాప
జాల విబుధార్చిత ని। ర్నిద్రా కృపచే బ్రోవుము। భ
ద్రాకృతి వృషతురంగ పా॥ ౧౧॥ స్వర్గము కరామల
కమహ। వర్గము ముంగొంగు పసిడివలె జూచెదరో। దు
ర్గాపతి నీభక్తులు। భర్గా కరుణాంతరంగ పా॥ ౧౨॥
గంగాతరంగసంగత। పింగజటాజూట దేవబృందార్చి
త నిస్సంగా ధవళాంగా రిపు। భంగా కరుణాంతరం
గ పా॥ ౧౩॥ జాలంధర భూజాతో। న్మూలనవాతూ
లదేవనుతపద ధృతకం। కాలాహతకాలా ముని। పా
లా గౌరాద్ధురంగ పా॥ ౧౪॥ కుక్షింభరిని పురాతన।
భిక్షుక నెటుబ్రోతునవుచు బెదరకు నీవా। యక్షేశుని
మిత్రుండవు। [illegible]న్వజనుతతుభాంగ పా॥ ౧౫॥ విస్మ

యము భవన్మహిమ మ|పస్మారతనైన హర శివాయను
నంతన్| భస్మమగు పాపములు స్మర | భస్మవిలేపితశు
భాంగ పా|| ౧౬|| శ్రీవిలసితభువనంబులు| దేవాంగకు
లకొసంగి దీనునిరీతి| న్నివేల కాటదిరిగెదు| భావజదో
ర్గర్వభంగ పా|| ౧౭|| అణిమాద్యైశ్వర్యంబులు | త్రిణ
యననీకుండ ఘనదరిద్రునిరీతిన్| తిరుకతిరిపెమేలెత్తగ|
ఫణిభూషణభూషితాంగ పా|| ౧౮|| కణమాత్రము
తోయంబును| నణుమాత్రము బిల్వదళము హరనీకు స
మర్పణసేయువాడెధన్యుడు| ఫణిభూషణభూషితాం
గ పా|| ౧౯|| శోణపురద్వారంబున | బాణునిపై కృప
ను భక్తపరతంత్రగి|ర్వాణనుతా కావుండవె| పాణి
విరాజత్కురంగ పా|| ౨౦|| బాణుడు నీపదములు గీ|
ర్వాణనుతా పూజచేసి భక్తాగ్రణియై| రాణించడె జ
గమందున| పాణివిరాజత్కురంగ పా|| ౨౧|| కణధూ
మపానతపమున | త్రిణయన నినుబ్రీతుజేసి దివియందు
గ్రహా| గ్రణియై వెలగడె కావ్యుడు| ఫణిభూషణభూ
షితాంగ పా|| ౨౨|| పంచాస్యంబు త్రినేత్రస|మంచిత
మష్టతనుయుతము మాధవ నీరూ|పెంచ నశక్యము జూ
డుము| పంచాశుగమదవిభంగ పా|| ౨౩|| పంచాస్యవా
హానీసతి| పంచాస్యుడవీవు నైక్యపద్ధతిగలమి| మ్మెంచన
శక్యము నరులకు| పంచాశుగ మదవిభంగ పా|| ౨౪||

ఒకటిమహావిరోగ్యతగను। నొకటి సవస్త్రౌషధీమహారాజః
ప్రదమిం। కొకటారోగ్యకరము తా। వక దృక్త్రియుని
ధవళాంగ పా॥ ౨౫॥ వారణగోరిపుకృత్తులు । చీరెలు
గా వేదసమితి శివ జెప్పగ నీ। వేరీతి దిగంబరుడవ।పా
రదయావృషతురంగ పా॥ ౨౬॥ ఈతి(గహదుర్బాధా।
జాతము నీనామమంత్రజాపకు గసినన్। భీతిలి తొలంగిపో
వును। పాతకహర వృషతురంగ పా॥ ౨౭॥ వన్నెదొ
లంగవు చోరుల।కు న్నిచజనంబులకును గొనభయము గు
సం । పన్నులు కుదువగొనరు నీ ।పన్నగభూషలు శు
భాంగ పా॥ ౨౮॥ అర్ణవతూణుజగత్సృరి। పూర్ణదయా
కీర్ణ దేవపూజ్యచరణు ని। న్వర్ణింప శక్తుడెవ్వడు। పర్ణా
హృదయాబ్జభృంగ పా॥ ౨౯॥ వరదా పాపజ్ఞులబ్రోచు
ట। ధురుదా నావంటి దీనునారసిబ్రోవన్ । బిరుదార
యగలదు పరా।త్పర గజదైతేయభంగ పా॥ ౩౦॥ దిగ
ధీశశిరఃకోటీ।రగణామణిదీప్తిపుంజరమణీయధగ। ద్ధగితప.
దాంబుజయుగళా। భగవంతా వృషతురంగ పా॥ ౩౧॥
కారుణ్యామృతరససం।పూరము దొలుకాడి వెలికిబొం
మినరీతి।న్నిరమ్యతనుద్యుతి యుగ్మ। పారు సదా వృషతు
రంగ పా॥ ౩౨॥ కొంచమయిన నీసేవ స।మంచితముగ
నరుల కలుషమంతయునడచున్, మంచుపిరియించురవిగ
తి। పంచాశుగమదవిభంగ పా॥ ౩౩॥ నారాయణుడ

ర్థాంగము। గౌరీసతియర్ధాంగమును కబళింప నిరా।కారుడ
వై రాజిల్లితి వా। పారదయాన్వృషతురంగపా॥ ౩౪॥
కులగోత్రవిహీనునకున్। కులగోత్రవిహారి మేమి గోవ్రత
సంబం। ధ్ములనుండదు నామదిలో। పలవారాంగధిని
షంగపా॥ ౩౫॥ సేవకులన్నాశను గొన నే। దేవుఁడు వి
షమారగించె దేవరచర్యల్। భావింపగ చిత్రంబులు। భా
వజదోర్గర్వఘ్నాంగపా॥ ౩౬॥ ఘాతలిఖించిన వ్రాతవి।
ఘాతంబొనరించి యామృకండసుతునకున్। ప్రీతిం జిరా
యువొసఁగవె పాతకహరవృషతురంగపా॥ ౩౭॥ శ్రీం
చకఖిలవేదంబులు। పంచమహాభూతరాజ్యభాస్కరవి
ధులన్నింటి భవన్మూర్తులని యె। పంచాశుగమదవిభం
గపా॥ ౩౮॥ హరుఁడనగా హరియనగా। సరసిజభవ
ముఖ్యదేవసమితియనంగా। ఒరగుదువన్నియు నీవై। పర
మదయాన్వృషతురంగపా॥ ౩౯॥ సేతువు ప్రారంభంబు
న। దాఁ తొలిసినపూజఁజేసి దైతేయకులవ్రాతమును దును
మాడె రాముఁడు। పాతకహరవృషతురంగపా॥ ౪౦॥
సముడెంబ్రకీలమున నీ। చరణమునారాధనంబు సలిపి దు
రమునన్। బలిమార్గపరుఁడతికరగ। పంచితభాస్వత్కు
రంగపా॥ ౪౧॥ ఏవేదంబులుగానని। దేవవరున్నిన్ను
మదిని దృఢముగ నిల్చెన్। నేవలతిన దలపోయగ। భా
వజదోర్గర్వఘ్నంగపా॥ ౪౨॥ గిరిసుతపుట్టిన దక్షుని। పై

పార్థివలింగశతకము.

రోషముబూంద పీరభద్రాకృతిచే మీరివధించవె దక్షు
న। పారదయా వృషతురంగ పా॥ ౪౩॥ అంగజహర నీ
భక్తులు। గంగకుబోవలెనె భక్తిగడలుకొనగని। స్నాం
గాలువబోదె పాపము। భంగా కరుణాంతరంగ పార్థి
వ॥ ౪౪॥ వెంటిమల యెల్లు బంగరు। కొంటె ధనువు యా
ఉరతుకుడు చెలిసాని। కొండసుతె నెవ్వరెన్నగ। పండితవ
త్సాంతరంగ పా॥ ౪౫॥ కాలాకృతిసరలజగ। జ్ఞాలముక
ర్మానకూలసంతిన్నేవే। ఏలింపుము జేకతతుల। పాలిం
చి దయాంతరంగ పా॥ ౪౬॥ కుంజసుమునవళియము ల
ర।వింద సుకోమలములార్యబృందనుతము లో। యిందుధ
ర నీపదములు। స్పందదయా వృషతురంగ పా॥ ౪౭॥
హర విశ్వేశ్వర శంకర। గిరిజా ప్రాణేశ వ్యాఘ్రకృత్తి
వసన నిర్నిరకరుణాకరుబోవు। పరిపాలించి కృప
పాంగపా॥ ౪౮॥ శంకరనక్తము రోబ్జన। శంకరజాలంధ
రాది శత్రువిజేజనా।శంకర యభయంకర భవ।పంకర
హిత వృషతురంగ పార్థివలింగా॥ ౪౯॥ శూలాయుధ
భక్తమనః। ఖేలా కరుణాలవాల కీర్తి విశాలా। కైలాస
నిలయ మమ్ముం। బాలించు దయాంతరంగ పా॥ ౫౦॥
కర్ణంబులు మీకథలా।కర్ణన సేయంగ జిహ్వ కడువినుతి
కని। స్పర్శన సేయగ నీవె య। పర్ణాహృదయాబ్జరం
గ పా॥ ౫౧॥ మేరుశరాసన త్రిదివ। ద్వారము పవృత

మయియుండు భవదీయపదా। బ్జారాధన తత్పరులకు।
పారదయా వృషతురంగ పా॥ ౫౨॥ త్రిగుణంబులతో
గూడియు। జగములు గలిగింపఁ బెంప సమయింపంగా।
దగియుండు లోకసాక్షివె। భగవంతా వృషతురంగ పా
ర్థివ॥ ౫౩॥ మారశతకోటిసుందర। మేరుశరాసనకటా
క్ష మిహికాంశుచి దే।వారాధిత చరణాబ్జయు।పాం
యా వృషతురంగ పా॥ ౫౪॥ జీవులకని యూహింపఁ।
భావింపఁగబడుదు భిన్నభావంబున నీ। వేవెలయుదువు నన్ని
యునై। భావజవోర్ద్వంగ పా॥ ౫౫॥ అంకిలిలేక భ
వత్పదపంకజములు పూజసేయు భాగ్యము నీ। కిం
కరునకొసఁగఁగదే। పంకజనయనసఖభాంగ పా॥ ౫౬॥
నీపదపూజాశక్తియు। నీ పాదాంభోజధ్యాననిరతత్వం।
బేహార్దు నాకునీగదె। పాపాసురమాపతంగ పా॥ ౫౭॥ ఆ
నందకాననవంబున। సాంద్రత విశ్వాసుపము రాముసుదే।
జానొందితవీ వేశత। భావవిభాభాసితాంగ పా॥ ౫౮॥
జననంబని మరణంబని। ధనదారాసూజబంధుతతి యని
నీవా। ఘనమాయారచితము కర। వనజాభసఖప్రసూ
రంగ పా॥ ౫౯॥ వామాంకంబున గౌరీ భామామణి మె
దుటనంది పార్శ్వంబుల సు(తా)ను(లుంచు) నీస
భ। పామరరక్షాంతరంగ పా॥ ౬౦॥ చింతామణిశృ
హస్థిత। కాంతాశ్లేషంబు విబుధగణసేవ్యము మాకాంత.

భవదీయరూపము। సంతముచూపుకృపపాంగపా॥ ౬౧॥
తారకమహోపదేశము। వారాణసినృతినిపొందువారి
కిసివే। తారకుఁడవయి యొసగుదువ। పారదయావృ
షతురంగ పా॥ ౬౨॥ సనకుఁడు సనందనుండును। సన
త్కుమారుఁడు సనత్సుజాతుండును ని। న్నానిశము సే
వింతురు కర। వనరుహభాస్వత్కురంగ పా॥ ౬౩॥
అంగజహారనీనామము। మంగళతరమహిమ విధిరమా
ధవులకు నె।న్నంగాదు వశమె నాకు న।భంగాకరుణాం
తరంగ పా॥ ౬౪॥ శాంతుంబద్మాసనుగతు।దాంతును
భూశాంతునిందుధరు బంచాస్యుం। జింతింతుందిక్రియను
ము।ఁ త్స్వాంతంబున వృషతురంగ పా॥ ౬౫॥ ఆవాహ
నంబుజేసెద। శ్రీవనపమహోగ్రహార శిష్టులగావం।గా వి
శ్వేశ్వాఖ్యంగను। భావజదోర్గర్వభంగ పా॥ ౬౬॥ చం
చత్సుజాతరూపస। మంచితపంచాస్యపీఠ మర్పించెదవే।
వేంచేసిబోగ్రిష్ఠభక్తుల।పంచాశుగమదవిభంగ పా॥ ౬౭॥
ఆద్యగిరిజామానస।హృద్య కైలాసనిలయ యెడగొ
ను మన్నం। పాద్యము నీరమ్ముమాత్రము। పాద్యంబుగ
వృషతురంగ పా॥ ౬౮॥ గంగానద్యుదకంబఘ। భంగం
బర్ఘ్యంబు నీమపాణియుగళికి। త్తుంగొనగదవే రిపువ
దభంగా గోరాడ్తురంగ పా॥ ౬౯॥ స్వామిపవిత్రోద
కము। త్వ్యాదరమ్మున నాచమనము నర్పించెద స। మ్మో

దమునఁగొనుము భక్తాభిపాదితకరుణాంతరంగ పా॥ ౨౦॥
పంచామృతములనభిషేకించెద శివదేవ వ్యాఘ్రకృత్తివ
సన మోదించి కలుషంబడంచుము। పంచాస్యగమదవి
భంగ పా॥ ౨౧॥ సోమాయనమో నమని ది। వ్యామో
దాంబువులనిన్నభిషేకింతున్। ప్రేమమెయి కరుణజూ
డుము। పామునగను వృషతురంగ పా॥ ౨౨॥ మాన
స్తోకేయనసుస్తవ నిరుద్రానువాక మనుజపసూక్తిన్।
నేనిస్వేదవస్త్రయుగము। భానుసహస్రప్రభాంగ పార్థి
వ॥ ౨౩॥ విజ్ఞానదాయకంబను। సజ్ఞానవిభాసకుండు
నగునీకిత్తున్। యజ్ఞోపవీతములు సుప్రజ్ఞాగోచరాధ్వరం
గ పా॥ ౨౪॥ త్ర్యంబకభస్మమునను దే। హంబఖిలంబ
లదిసేతులారపదయుగంబు బూజింపగనీగ రా। పంబిన
వేడ్కల బెరంగ పా॥ ౨౫॥ ఘనసార వాసితమ్ము మల।
యనగేంద్రసముద్భవంబు నర్పించెద చంద్రనమిద్వగ్రో
నగదె కరివనరుహాభాస్వత్తురంగ పా॥ ౨౬॥ అక్షత
ముల ధవళతర పరీక్షితముల నిందుముకుట యేబూజిం
తున్। రక్షింపుము భక్తావన। పక్షిధ్వజనుతశుభాంగ
పా॥ ౨౭॥ ఛిద్రరహితబిల్వంబుల। రుద్రాభవదీయ న
యనరూపంబుల నిర్ణిద్రా యర్పించెద గొను। భద్రా
కృతివృషతురంగ పా॥ ౨౮॥ కుందకరవీరచంపక। మం
దారద్రోణవకుళమాలతులను ని। స్స్వార్థంగ పూజింతు

ద న।స్పందదయా వృషతురంగ పా॥ ౭౯॥ దీపంబంధ
తమశ్చయ। రూపహరంబిదెగొనుము విరూపాక్ష జగ।
ద్వ్యాపక యర్పణజేసెద । పాపౌఘతమఃపతంగ పా
ర్థివ॥ ౮౦॥ పాయసమును ఫలగముమా। నాయకఘృ
తయుక్తముగను నైవేద్యంబే। జేయుదుకృపగొనిమమ్మే
డ। బాయకుగోరాద్రురంగ పా॥ ౮౧॥ తాంబూలీదళ
ములు కర్పూరంబును పూగీఫలములు రమణసుధాయు।
క్తంబుగ తమలముగొనగదె। పంబినవేడ్కలు బెనంగ
పా॥ ౮౨॥ నీరాజితపదయుగళకి।నీ రాజనమిత్తు దేవ ని
కరశిరఃకో।టీరచ్ఛన్నపదాబ్జ యే। పారదయా వృషతు
రంగ పా॥ ౮౩॥ హరతావకీనమంత్రో। చ్చరణము సే
యుచును పుష్పసంచయమిదె నీ।చరణసమర్పణజేసెద।
పరిగ్రహింపు ధవళాంగ పా॥ ౮౪॥ ఏపట్లనుండి మ
మ్ముం(గా పాడగవచ్చితిటకు కరుణనుచటం। బ్రోపిం
చి ప్రోవుమమ్ముం। బాపౌఘతమఃపతంగపా॥ ౮౫॥ అ
పరాధంబులజస్రము।విపరీతంబులుగజేసి వెలసితినీవే(
కృపజూచిబ్రోవవలెనను। ప్రపన్నరక్షాంతరంగ పార్థి
వ॥ ౮౬॥ స్నానమెరుగ సంధ్యనెరుగ। మానుగ భవదీ
యనామమనుజపమెరుగన్। దీనుడననుబ్రోవగదే। భాను
సహస్రప్రభాంగ పా॥ ౮౭॥ కడుపునకు దిరుగ కాల
ము। గడచనొప్పు తుదినీకడజేరితి యే।వడువున బ్రో

చెదోదయ మే|ర్పడఁగానను వృషతురంగ పా॥ ౭౮॥
బోయయయినకన్నపవలెఁ జేయుగజాల దృఢభక్తి శివ
కృపచే నన్నే|యనువున బ్రోచెదొదయ| బాయక గో
రాట్తురంగ పా॥ ౭౯॥ గణనాథజనక దివిష|ద్గణనాథ
సమర్చితాంఘ్రికమలయుగళ ని|ర్గుణ కరుణావరుణాల
య| ఫణిభూషణభూషితాంగ పా॥ ౮౦॥ సుమనోహ
రహృద్యంబై| సుమనస్సంప్రాజ్యమగుచు సుమనఃప్రద
మై| యమరుభవన్మనువు రివు| ప్రమదాగళసూత్రభంగ
పా॥ ౮౧॥ వలరాజ్ఞులకులసోనం|జెలువుగ నిను ముఁప
నేత్రశిఖినుంచిన నీ| తలపుగని యుగ్రుడనినిను| బలికిరో
గోరాడ్తురంగ పా॥ ౮౨॥ ఛందోలంకరణములర|వింద
భవోపాశితములు విబుధనుతములో| యిందుధర నీపద
ముల|స్పందదయా వృషతురంగ పా॥ ౮౩॥ కరుణకీను
దమ్ములందున|శిరసునచదలేరుదరహాసితముముఖమునం|
బరగు భవదుత్తమాంగము| పరమదయా వృషతురంగ
పా॥ ౮౪॥ తారాగణకాంతితిర|స్కారీకరణచణపదన
ఖంబులఝాపం| గారాదే దయచేత న|పారదయా వృ
షతురంగ పా॥ ౮౫॥ హృదయకమలమధ్యంబున| సద
యా యుమతోడగూడి సంతతమును నా|మదిలోనబా
యకుండుము| వదలకగోరాడ్తురంగ పా॥ ౮౬॥ మించి
నవేడుకతోసే|వించెద పసపాగ్రిహాదృ విశ్వేశ్వర నా|

హాంచిత నీపదయుగ్మము। పంచాశుగమదవిభంగ పా
ర్థివ॥ ౯౭॥ ధనమడుగ ధాన్యమడుగను। ధనదసఖా త్వ
త్పదాబ్జదాస్యంబె పార్థివ జేసెద నీగదె కర। వసరు
హభాగ్యత్పుర్రంగ పా॥ ౯౮॥ జలజాంకుశాది రేఖా।
కలితపదాబ్జములుజూడ గదిరెడు మదిలో।పల బార్థిం
చెద జూపవె। పలుమరు గోరాడ్తురంగ పా॥ ౯౯॥ శ్రీ
రాజితగిరిరాజవి।హారా మేరునగధీర యఖిలాశ్రితమం।
దారాయఘుదూరదయా।పారావారధవళాంగ పార్థివ
లింగా॥ ౧౦౦॥ విసివితి సంసారంబున। పసలేదొకలేశ
మైన భవ నీపదమే।దెసగాగ మ్మితి బోవ్రుము। భసిత
విలేపితశుభాంగ పా॥ ౧౦౧॥ నిటుగలపద్యములు నా।
బోటులు కవితన్రచించి పొగడగలరె నా।పాటి యిది
చిత్తగింపుము। పాటితశాత్రవచయాంగ పా॥ ౧౦౨॥
కించిద్జ్ఞుడనగు నేను ర।చించిన పద్యములు కరుణ చేగో
నదగు లాలించి శుకవాక్యములగతి। పంచాశుగమదవి.
భంగ పా॥ ౧౦౩॥ శివశక్త్యనుకూలంబున। కవితా
ష్టోత్తరశతంబు కందంబుల్నే। తపిలిరచించితి నీనుమీ
భవహారకరుణాంతరంగ పా॥ ౧౦౪॥ ముల్లోకరక్షనీ
కృప।వల్లను తను జేతజూపువడువున నీవా।ల్వెల్లి విరియు
మమ్మేనలై। పల్లవితదయాంతరంగ పా॥ ౧౦౫॥ పును
కలు పేరుగణ్యాల్చిన। ఘనుడవు నాకవిత యేహ్యాకరమై

నను గై|కొనదగుకృపచేతను కర|వనరుహాభాస్వత్కు-
రంగ పా॥ ౧౦౬॥ వేంకట్రామసమాఖ్యుడ| పంకజభ
వవినుతకామభట్లకులుడ నీ| కింకరుడబ్రోవుమీ కర|పం
కజభాస్వత్కురంగ పా॥ ౧౦౭॥ మంగళము మహా
దేవా| మంగళ మార్యాసహాయ మారమదహరా|
మంగళపు టారతి గొను మ|భంగా కరుణాంతరంగ
పార్థివలింగా॥ ౧౦౮॥

భవానీశంకరార్పిత మస్తు.

శుభమస్తు.

శ్రీ పాల్గజపతి చరిత్ర.

ఆంధ్రకవిత్వవిద్యావిశారదులార పండితకవిసార్వభౌములార। కాంభట్లవంశ్య వేంకటాద్రిమకవికృత సీసమాలవినుండుచిత్తగించి। స్మరణమాత్రను పాపసంక్షయంబొనరించు గంగానదికి ప్రతికృతియైన। వంశధారానదీవరపూర్వతటమందు పర్లాకిమిడి ధరాపాలకుండు। భగరతదిలీపనాభాగమాంధాత్రాది పూర్వరాజులబోలు పుణ్యాత్ముడు। కడుపున బుట్టిన కొడుకులరీతి గాప్రజలబాలించినభవ్యయశుడు। ఆత్రేయగోత్రవిఖ్యాతిజెన్నొందిన గాంగసత్కులవార్ధికౌస్తుభుండు। దానరాధేయవిద్యాభోజుడన నొప్పు పురుషోత్తమ దేవభూపపౌత్రుడగు జగన్నాథనారాయణగజపతిదేవాగ్రపుత్రుండు ధీయుతుండు। ప్రాపిత మీపప్రతాపరుద్రాభిఖ్యదేవగజపతిక్షితిప్రభుండు। అమలవేదాంతరహస్యవిధిజ్ఞుడై తారకయోగసంధానీయగుచు। నొకనాటి రాత్రిసౌధోపరితలమున నాత్మానుసంధానమరసియుండ। శ్రీమన్మహేంద్రపుత్రీనదీతటమున మేళెపుట్టి గ్రామ

పృధివియందు । శ్రీజగన్నాధకాశీపుర ముఖలింగ దివ్య
బృందావన దేవళముల । మేలిమిపనులతో మేలమాడగ
జాలు భాసుర ప్రాసాద భాగమ్మునందు । భద్రసింహాసన
భాసమానుండయి యిరుగడ భామినులెలమిగొలువ । కర
గత వేణునిక్వాణవిలాసుని కంఠకౌస్తుభమణి కాంతిభా
సు । రాధాముఖాంభోజరాజితదరహాసు వక్షోవిరాజ
చ్ఛ్రీవత్సభాసు । నాయతపీతకౌశేయకాంచనవాసు శ్రీశు
గోపాలేశుచిద్విలాసు । వేంచేసియున్న శ్రీవిభుని కన్ను
లగాంచి పురుషసూక్త విధాన పూర్వకముగ । సద్భక్తి
దివ్యోపచారముల్గావించి యానందమునవోలలాడియుం
డు । నంతనిశాంతమై యలరారగొబ్బున కనులు దెరచి
చూచి కడకతోడ । సాధ్వీమతల్లి కృష్ణప్రియా దేవిని చం
ద్రవదను గౌరచంద్రదేవ । గజపతిరప్పించి కనువేడ్క
తోడుత స్వప్నవృత్తాంత సత్సరణి జెప్ప । మస్తకవిన్యస్త
హస్తాబ్జులై వారు దేవభవద్భక్తి భావమునకు । మోదం
బునొంది దామోదర దేవుండు ప్రీతచేతస్కుడై ప్రేమ
తోడ । మరియింటవసియించి మనలగాపాడంగ చెలువు
గానిటకు వేంచేసెగాన । మహిత దేవగృహనిర్మాణంబు
గావించి వేవే ప్రతిష్ఠగావించుటకును । నాజ్ఞయీదగు
మీగలని విన్నపము సేయ సురసనున్నట్టి కృష్ణప్రియ గని ।
దేవి తావకమనోభావానువర్తినయి కృష్ణదేవుడు పృథ్వీ

ర్తినొంద । మనలఁగటాక్షించె మామకాజ్ఞను మీరె దే
వాలయంబు ప్రతిష్ఠ జేయ। నిర్మాణకుశలుల పేర్మితో ర
చించి వేయాలయంబు గావింపుడనుచు । సామోదమ
నమున ప్రేమతో సెలవియ్య ప్రభునాజ్ఞ శిరమున పాదు
కొల్పి। వాస్తువిద్యాకర్మ వైశద్యయుతులైన పనివాళ్ల
రప్పించి సనయమునను। ఆలయనిర్మాణమాద్యంత మెరి
గించి యాజ్ఞయొసంగినయంతవారు । పురాతనాసంహార
పుణ్యమహాకథా భాసురప్రతిమావిలాసములను । గోవ
ర్ధనోద్ధార గోపీవసనచౌర్య కాళీయమర్దనకథనములను।
ముష్టికచాణూరమురకంసనరకాదిభంజన యుద్ధప్రపం
చములను। భవ్యశిలామయ పాంచాలికలనందు నిర్మాణ
మ్మొనరించి నేర్పుమీర । ప్రాకటంబైన మిన్నాకటావా
పనుల్ జిలుగుపనులతోడ చెల్వుమీర । మించు వేడుకను
నిర్మించి పూర్తియొనర్చి వేవేగమునవిన్నవించుటయును।
సామంతవృద్ధమిత్రామాత్యముగ తర్లి కాణ్వసూత్రో
క్త సత్కర్మయుక్త । పురుషోత్తమక్షేత్ర భూసురయు
తుడయి నిజబిరుదావళీవ్రజము జెలఁగ । శుభదినంబున
నింద్రవిభవంబు చెన్నార దేవాలయంబు ప్రతిష్ఠ సేయ।
నాచార్యముఖ్య ఋత్విగాద్యర్చనమొనర్చి దేవీసమేతుడై
దీక్షబూని। శాలివాహనశకసంవత్సరంబులు వేయు నె
న్మిదినూర్లు వెళ్లినపుడు। ద్వాదశసంఖ్యగా వైకృతిమా

ధవ శుద్ధపంచమి గురుశుభదినమున । భవ్యతులాలగ్న
పరమపుష్కర వేళ నాలయ దివ్యసింహాసనమున। నభము
న దేవదుందుభి నినాదంబులు గంధర్వనర్తన గానములు
ను। బహుళభేరీతూర్యఝాంకారరవములు దిగ్భ్యానభం
బులు దీటుకొనగ । శ్రీరాధికాలలితా రాజవదనలు పా
ర్శ్వంబులందున బలసికొలువ। హారకిరీటకేయూరభూ
షితవేషు భక్తసంరక్షణ పారితోషు । శ్రీసతీహృదయ
రాజీవబోధనపూషు పంచేషుపంచేషు పరమపురుషు ।
వేణుగోపాలశ్రీవిభునందు నెలకొల్పి చింత్యమనోరధ
సిద్ధిగాంచి। యాచార్యముఖ ఋత్విగాద్యర్చన మొనర్చి దీ
క్షసమాప్తిసద్దివసమందు। గోదానములు కన్యాకాదాన
ములు మహీదానాది షోడశదానములును। వేడ్కతోడ
నొనర్చి వివిధదేశాగత విప్రజనాళి సంప్రీతినొంద। నమల
భక్ష్యాన్నభోజ్యముల సంతర్పించి సంభావనలొసంగి స
ర్వసమ్మగను। ఆలయమార్జనాద్యఖిల కృత్యములకు నిత్య
పూజాభోగకృత్యములకు। నయనమాసత్తపక్షాద్యుత్స
వములకు తగువారి నచటసంధానపరచి । శుభదివసం
బున విభవయుక్తంబుగా డంబుమీరగ ప్రయాణంబుసే
య। దొరలు బిసోయీలు సరదార్లు నౌకరు లిరుగడల
ను బరాబరులు సేయ। గంభీరవేసులతో గజసమూహం
బులు మందయానమున నింపొందినడువ। కీర్తినిప్రకటిం

చు జుల్మతీహయములు పైగోవుటంగనాల్ బలసియుం
డ। కాహళనిస్సాణకమనీయఘోషము లక్కుబంతరాళ
సంకలితమగుడు। భోగ్యకోనగమంగళారాత్రికంబు లా
చారలాజలు పుష్పసంచయంబు। వృద్ధపుణ్యాంగనావి
సరదీవనలతోనింపుమీర పరిగ్రహించిచనగ। శుద్ధాంత
చేటికావృద్ధసమేతమై రమణ పర్తాపురీరాద్యలక్ష్మి।
మానితచతురంతయానాధిరోహమై విభుని పజ్జను బు
భుపతిభుసతిగతి। నింపుమీరంగమహేంద్రుండు భోగా
ర్థమవనికేతెంచునట్లతిముదమున। మహితదివ్యరథసమా
రూఢుడై తాను నెడనెడభూవిభులిచ్చునట్టి। యుప్పనా
లక్కట్నంబులతిముదంబునగొంచు దరహసితము మోము
దమ్మినొప్ప। మాన్యదేవసభాసమానమై యలరుదర్వా
రీమహలులోనవాత్రిభవముగ। భాసురరత్నసింహాసనం
బందున వేంచేయుగజపతివిభునికీర్తి। భక్తరక్షణవేణు
గోపాలదేవ। పృథ్వియందు నేకోత్తరవృద్ధి బొందగ।నా
విధుస్తారకార్కమై యతిశయిల్ల। నిందువేడుకతో గరు
ణించవయ్య॥